## పాఠము - 10
## దేవుని కిచ్చుట

దేవునికి ఇచ్చుట అనగా అర్థమేమి ? ఈ విషయములందు నా బాధ్యతలు ఏమిటి ?

నేడు క్రైస్తవ్యమునందు ఇచ్చుటను గూర్చిన అంశము ఉన్నతమైన వితండవాదపు అంశముగా నున్నది. ఎందుకనగా దేవుని పిల్లలకు అనేకమైన యోగ్యమైన కార్యములకు ఇచ్చుటకు గల ఒత్తిళ్ళే. క్రైస్తవ్యము నందు బహుశ ఇది ఒక అత్యంత అర్థరహితమైన (తప్పుగా భావించెడి) అంశముగా పరిగణించబడినది.

నూతన నిబంధనయందు గల "ఇచ్చుట"ను గూర్చి నీవు సరిగా అర్థము చేసికొనుటకు ముందుగా నీవొక సత్యమును తేటగా గ్రహించవలసి యున్నది. దేవునికి నీ డబ్బు అవసరము లేదు. సమస్తమును ఆయనవే.

గృహ నిర్వాహకత్వములో తన జీవితము నందును మరియు తన వనరుల యందును క్రైస్తవుని బాధ్యతను గూర్చి ఈ పాఠము తెలియచేయనై యున్నది.

1. ఏదైనా ఇచ్చుట నిజముగా సరియైనదని తలంచుటకు ముందుగా నిన్ను నీవు సమర్పించుకొనుటకు (ఇచ్చుకొనుటకు) ఇష్టపడాలి.

    ఎ) దేవుడొక వెల చెల్లించి నిన్ను కొనియున్నాడు. ఆ వెలయే తన రక్తము. మరియు నీవు ఆయనకు చెందిన వాడవు. 1 కొరింథీ 6 : 19-20.
    బి) నీ శరీరమునొక సజీవ యాగముగా సమర్పించుమని దేవుడు ఆదేశించి యున్నాడే గాని నీవద్ద గల వస్తువును (ఉదా : - దినచర్య పుస్తకమును) కాదు. రోమా 12 : 1.
    సి) దేవుని సేవ నిమిత్తమై సమర్పించబడిన జీవితముతో పాటు సిద్ధమైన మనస్సు మరియు హృదయము ధన సంబంధ అర్పణలు సమర్పించుటకు నడిపించును. ఆ విధముగా చేయుట ద్వారా దేవుడు నిన్ను దీవించగలడు. 2 కొరింథీ 8 : 3-5 12.

2. నేనెందుకివ్వవలెను ?

    ఎ) యేసుక్రీస్తు యెడల నీకుగల యథార్థమైన ప్రేమను నిరూపించును. 2 కొరింథీ 8 : 8.

బి) కృప యొక్క లక్షణము అభివృద్ధి పరచును. ఇచ్చుటకు కృప తప్ప మరి ఏ ఇతరమైన ప్రత్యేక తలాంతులు లేక సామర్థ్యములు అవసరము లేదు. 2 కొరింథీ 8 : 6-7 9 : 8.

సి) ఇచ్చుట ద్వారా పరలోకమందు ధనమును సమకూర్చుకొందువు. లోక సంబంధమైన సంపదపై నుండి దృష్టి తొలగింపబడును. అట్టివి అదృశ్యమగును. ఫిలిప్పీ 4 : 17 మత్తయి 6 : 19-21.

డి) నీ అర్పణద్వారా అధికలాభం పొందు వ్యక్తి ఎవరంటే - నీవే. అపొ. కార్య. 20 : 35.

3. నా అర్పణలను నేనెచ్చట చెల్లించవలెను ?

ఎ) నీ స్థానిక సంఘమునందు నీ అర్పణలు చెల్లించుటయే నీ ప్రాథమిక కర్తవ్యము నూతన నిబంధన యందు స్థానిక సంఘ పరిచర్యకు మాత్రమే పరిమితమైనట్లుగా చూడ గలము.
1 కొరింథీ 16 : 1-3 వాక్య భాగము దీనికి సరియైన లేఖన భాగము.

బి) సహజముగా ఎవ్వరైనను స్థానిక సంఘమునకు వెలుపల అర్పించుటకు స్వేచ్ఛను కల్గియున్నారు. దేవుడు దానిని సహితము ఉపయోగించి ఆశీర్వదించును. ఏది ఏమైనప్పటికి దేవుని యేర్పాటు ప్రకారము స్థానిక సంఘమే కేంద్ర బిందువు. స్థానిక సంఘమునందు దేవుడు నిన్ను కోరిన దానికి భిన్నముగా నీవు సంఘము వెలుపల ఇచ్చుట తగదు. సమయమును వెచ్చించుట మరియు పరిచర్య చేయుట యందు కూడా ఈ విధానము అంతే సత్యము.

4. నా అర్పణదేని నిమిత్తమై వినియోగింపబడ వలసి యున్నది ?

ఎ) సంఘ నాయకులకు ఆర్థికముగా సహాయపడు నిమిత్తము.
1 కొరింథీ 9 : 13-14 గలతీ 4 : 6 1 తిమోతి 5 : 17-18.

బి) నీ సంఘము చేపట్టిన ఇతర దైవ కార్యక్రమముల నిమిత్తము. ఫిలిప్పీ 4 : 15-16.

సి) సంఘము నందు తమ్మును తాము పోషించకొనలేనట్టి నూతన నిబంధన నియమములకు విధేయులైన నమ్మకస్తుల కొరకు. అపొ. కార్యములు 6 : 1 1 తిమోతి 5 : 9-10, 16.

డి) నీ సంఘ నాయకత్వము నిర్ణయించు ఇతర అవసరతలను తీర్చుకొను నిమిత్తము.
2 కొరింథీ 8 : 4 అపో. కార్యములు 11 : 27-30.

ఇ) ప్రపంచము నందంతటను సువార్త వ్యాపించుట కొరకైన సహాయము నిమిత్తము (ప్రపంచ సంస్థలకు).
ఫిలిప్పీ 4 : 15-16.

5. నేను అర్పించవలసినదేమై యుండవలెను ?

నీవు నీ జీవితమును ప్రభువునకు సమర్పించ వలసి యున్నది. ప్రభువైన యేసు క్రీస్తును నీవు ప్రేమించుటను బట్టి నీ అర్పణహృదయ అంగీకారముతో కూడినదై యుండవలెను. బైబిలు నుండి ఇతర అర్పణలను గూర్చి పరీక్షింతము.

ఎ) మత నియమముల ప్రకారము యూదులు తమ ఆదాయమునందు కొంత శాతము ఇచ్చునట్లుగా పాత నిబంధన గ్రంథమునందు పేర్కొనబడినది. అదే దశమ భాగము. దశమ భాగము అనగా ఒకని ఆదాయమునందు పదియవ భాగము. దీనికి తోడుగా వారు తమ స్వేచ్ఛార్పణలను ఇతర అనేక దైవకార్యక్రమముల నిమిత్తమై అర్పించుచూ తమ పూర్తి అర్పణలను పదిశాతము కంటే ఇంకను అధికముగా అర్పించిరి.
2 దినవృత్తాంతములు 31 : 11-12 ద్వితి. కాండము 12 : 5-7.

బి) ఇచ్చుటలో సంఘము పాత నిబంధన నియమమునకు కట్టుబడి యుండ అవసరము లేదు. ఏమైనప్పటికిని పాత నిబంధన నియమములు దేవునితో మనకుండ వలసిన సంబంధపు విధానములను అనుసరించుటకు ప్రారంభింప చేసి యున్నవి. 1 కొరింథీ 10 : 11 రోమా 15 : 4.

6. ఇచ్చుటను గూర్చిన నూతన నిబంధపు నియమముల అన్వయము మూడు భాగములయందు చూడగలము.

ఎ) ఆకృతి : ప్రారంభ క్రైస్తవుడు తన జీవితపు అన్ని విషయములందు క్రమ శిక్షణను అలవర్చుకొనవలసి యున్నది.
ఇచ్చుట యందు – దశమ భాగము ఇచ్చు నియమము ఈ విషయములో సహాయపడగలదు.

బి) ఉత్సాహముగా ఇచ్చుట : ప్రభువునందున్న ఒక వ్యక్తి ఎదుగునట్లుగా పై నియమమును అధిగమించు అలవాటును అభివృద్ధి పరచుకొనవలసి యుండును. ఉత్సాహముగా నిచ్చు అర్పణయొక్క కృప తరువాత తన జీవితములో నిజ రూపము దాల్చును. ఇచ్చుట యొక్క నూతన నిబంధన సూత్రము 2 కొరింథీ 9 : 7 నందు సంక్షిప్తముగా తెలియచేయబడినది.

1. 'ఒక మనుష్యుని తలంపు తన మనస్సుకు సరియైన రీతిగా' నీ అర్పణనీకును దేవునికి మాత్రమే పరిమితి కావాలి.
2. 'సణగుకొనకయు' నీ అర్పణదురుద్దేశ్యముతో కూడినదైతే నీవు దేవుని దీవెనను అనుభవించలేవు.
3. 'అవసరతను బట్టి' నీవు 'దశమ భాగము' లేక మరియే ఇతర నియమముతోను నియంత్రించబడలేదు.
4. ఉత్సాహముగా నిచ్చు వానిని దేవుడు ప్రేమించును.

సి) సమర్పణతో కూడిన అర్పణ: సమర్పణతో కూడిన అర్పణద్వారా క్రైస్తవునియందు సంపూర్ణ ప్రతిఫలమును చూడగలము. సామర్థ్యము కంటే నెక్కువగా నిచ్చుట ఒకనికి భారముగా నుండ వచ్చును. ఈ సందర్భములో అర్పణయొక్క కృప తన జీవితములో సంపూర్ణము చేయబడును.
2 కొరింథీ 8 : 3 2 సమూయేలు 24 : 24.

7. ఇచ్చుట యొక్క ఇతర నియమములు :

ఎ) యోగ్యమైన రీతిగా ఇచ్చుట : దేవుడు నిన్ను అభివృద్ధి పరచులాగున ఇమ్ము. ఇతరులు ఇచ్చు దానిని గూర్చి నీవు వ్యసనపడవద్దు. దేవుడు నిన్ను ఆశీర్వదించి అనుగ్రహించిన సంపదకు తగినట్లుగా ఇమ్ము. 1 కొరింథీ 16 : 2 2 కొరింథీ 8 : 12..

బి) 'విత్తుట మరియు కోయుట' నియమమును ఎల్లవేళలా జ్ఞాపకము నందుంచుకొనుము. 2 కొరింథీ 9 : 6 గలతీ 6 : 7-9.

సి) నూతన నిబంధన అర్పణసాధారణమైన దశమ భాగముకంటే ఇంకను ముందునకు తీసికొని వెళ్ళనై యున్నది. నీ జీవితము, వనరులు యేసుక్రీస్తు యొక్క సంపూర్ణ స్వాధీనమునకు అప్పగించుకొనుటయే. నీ జీవితము ఆయన స్వాధీనము నందున్నట్లయిన నీ వనరులు కూడా ఆయన స్వాధీనమందే యుండును. ధనముతో పాటుగా నీ సమయమునకు, సేవకు కూడా పై తెలియచేయబడిన నియమములు వర్తించును.

1. మనము ప్రభువైన యేసుక్రీస్తు సారూప్యముగల వారమగునట్లు చేయుటయే దేవుని పథకమై యున్నది. రోమా 8 : 29.
2. దేవుని ప్రాముఖ్యమైన స్వభావము ఇచ్చుట మరియు ప్రభువైన యేసుక్రీస్తుగా అవతరించుట. యోహాను 3 : 16 1 యోహాను 4 : 10 2 కొరింథీ 8 : 9.
3. బైబిలు నియమముల ప్రకారము నీవిచ్చినట్లైతే, ప్రభువైన యేసు క్రీస్తు యొక్క స్వభావమును నీ జీవితమునకు అన్వయింప చేసుకొనగలవు. అప్పుడాయన నీ ద్వారా మహిమపర్చబడగలడు. 2 కొరింథీ 9 : 8-15 మరియు దినవృత్తాంతములు 29 : 8-13.

## ప్రాథమిక ప్రశ్నలు

నేను సరియైన వాటి నిమిత్తము ఇచ్చు చున్నాననియు మరియు నా ద్రవ్యము (మరియు సమయము) దేవుడు వాటిని కల్గియుండునట్లుగా ఖర్చు చేయబడచూ యున్నదని నాకు ఎట్లు తెలియును ?

1. స్థానిక సంఘమునకు నలువైపులా నీ అర్పణను (సమయము, పరిచర్య మరియు ద్రవ్యము) కూడబెట్టుము. నేటి యుగమునకది ప్రతిష్టింప బడిన (అభిషేకింపబడిన) దేవుని ఆలయము.
2. నేడు అనేక సంఘములలో సంఘపు ఆర్థిక విషయముల బాధ్యతను నిర్వర్తించుటకు కొంతమందితో కూడిన ఒక గుంపునకు అప్పగించు చున్నారు. ప్రార్థనా పూర్వకముగా స్థానిక సంఘము ఎన్నుకొనుటకు దేవుని నాయకత్వము మారదని వాక్యము నందలి నియమములను పాటించినట్లయితే ఈ విషయములను సరిగా నిర్వర్తించు నట్లుగా బలమైన కారణము నీకు కన్పించినట్లయిన అప్పుడు నీవు ఆ బాధ్యత వహించి వారితో మాట్లాడ వచ్చును. సంతృప్తికరమైన సమాధానము లభించని పక్షములో మరియొక సంఘమును వెదకు కొనునట్లుగా నీవు ప్రార్థించవలసి యున్నది. 2 కొరింథీ 8 : 20-21.

## 10వ పాఠము - ఇచ్చుట

### ప్రశ్నోత్తరి

1. దేవుడు నీ ద్రవ్యమును కోరుట లేదనెడి సత్యమును నీవెట్లు నమ్ము చున్నావో తెలుపుటకు నీ స్వంత బైబిలు పఠనాను సారముగా ఒక కారణము తెల్పుము.

2. నీ ద్రవ్యమునేదైనను దేవుని పనికిచ్చు తలంపునకు ముందుగా నిన్ను నీవు మొదటగా దేవునికివ్వ వలసి యున్నది. దీని కనుకూలమైన మూడు కారణములను తెలియ చేయుము.

   ఎ)

   బి)

   సి)

3. నీవు నీ వనరులను దేవుని కిచ్చుటకు గల మూడు కారణములను తెల్పుము.

   ఎ)

   బి)

   సి)

4. క్రైస్తవులు తమ సమయమును, పరిచర్యను మరియు వనరులను మొదటగా స్థానిక సంఘమునకు ఇవ్వవలసి యున్నది. ఇది ఎట్లు యథార్థమో క్లుప్తముగా వివరించుము.

5. ద్రవ్యము (సంఘ రాబడిని) స్థానిక సంఘము ఎట్లు ఉపయోగించ వలసి యున్నదో తెలుపు ఐదు విషయముల జాబితాను వ్రాయుము. నీ జవాబునకు సరిపడు లేఖన భాగముల (వచనములను) నొక్కొక్కటి ఒక్కొక్క సందర్భమునకు సూచించుము.

   ఎ)

   బి)

సి)

డి)

ఇ)

6. క్రైస్తవుడు తన అర్పణను ---------------------------------------------
------------------------------ ------------------------------------
--------------------------------- అర్పించ వలెను. ఎందువలన ?

7. ఇచ్చుటను గూర్చిన మూడు సోపానములను (మెట్లను) క్లుప్తముగా వివరించుము.

ఎ)

బి)

సి)

8. క్రైస్తవునికి 'దశమ భాగము' నిర్ణయించబడిన నియమము కాదు. దశమ భాగమునకు బదులుగా 2 కొరింథీ 9 : 7 నందు అర్పణయొక్క నాల్గు తలంపులేవి ?

ఎ)
బి)
సి)
డి)

9. నీ యొక్క ----------------------------------------------------
దేవుని స్వాధీనము నందున్నట్లయితే -----------------------------------------
కూడా ఆయన స్వాధీన మందుండును.

10. యథార్థమైన నూతన నిబంధన అర్పణను గూర్చి వివరించుము.

11. దేవుని కిచ్చుటలో ప్రధానముగా లబ్ది పొందునటువంటి వారు ఎవరు ?

దేవుడు / సంఘము / కాపరి / ఇచ్చువాడు.

12. ఈ పాఠము యొక్క ప్రధాన ఉద్దేశ్యమును క్లుప్తముగా వివరించుము.

కంఠత వాక్యములు : (ఈ పేజీకి వెనుకవైపు వ్రాయుము)

2 కొరింథీ 9 : 7 మత్తయి 6 : 21 2 కొరింథీ 8 : 9.

గమనిక : అనేక సంఘ వేదికల నుండియు, రేడియో మరియు టి.వి. కార్యక్రమములలోను ఇచ్చుటను గూర్చిన ఈ క్రింది ఉపదేశములను నీవు విను చుందువు.

1. ఇచ్చుటను గూర్చి క్రైస్తవుల ప్రథమ కర్తవ్యము తమ ద్రవ్యము.
2. ఏ మంచి పనికైనను ఇచ్చుటకు క్రైస్తవులకు స్వేచ్ఛగలదు.
3. నీవివ్వక పోయినట్లైన దేవుని కార్యమునకు ఆటంకము కల్గును.

ఈ పాఠము నందు నేర్పబడిన బైబిలు సూత్రముల ద్వారా ఈ బోధనలు అసత్యములని నీ వెరుగవలసి యున్నది. ఎందులకు ?

ఈ పాఠమునకు సంబంధించిన అంశము నందుగాని మరి ఏ ఇతర పాఠములందు గాని నీకున్న సందేహములను లేక సంశయములను ఇచ్చట వ్రాయుము.